యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- కలెక్టర్ సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 27 : దేశ భవిష్యత్తు యువతరంపై ఆధారపడి ఉందని, దురలవాట్లకు లోనవకుండా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో కలిసి జిల్లా అధికారులతో కూలంకశంగా చర్చించారు. వాటి నియంత్రకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రస్తుతం సమాజాన్ని ఆల్కహాల్, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు పట్టి పీడిస్తున్నాయని, వాటికి దూరంగా ఉండేలా యువత, పెద్దలు కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వాడకం నియంత్రణకు యాక్షన్‌ప్లాన్ రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఎస్పీకి సూచించారు. మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ యంత్రాంగం మాదకద్రవ్యాల నియంత్రణపై చర్యలు తీసుకున్నామన్నారు. కొల్లాపూర్‌లో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ర్యాలీ చేపట్టామని తెలిపారు.

సమావేశంలో డీఎస్పీ శ్రీనివాసులు, జిల్లా ఎక్సైజ్ అధికారి గాయత్రి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవినాయక్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట, సెప్టెంబర్ 27 : గ్రామాల్లో నల్లాల ద్వారా ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా అధికారులు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని నడింపల్లిలో ఏర్పాటు చేసిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా చేసే సహాయకులు తాగునీటి సరఫరాలో ప్రధానభూమికగా వహిస్తుంటారన్నారు. శిక్షణ వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటికి ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పైపులైన్ లీకేజీలు ఇతర మరమ్మతు పనులు ఉంటే వెంటనే పూర్తి చేసి నీళ్లు అందించాలన్నారు. శిక్షణ ద్వారా గ్రామ మంచినీటి సహాయకులు చిన్న చిన్న మరమ్మతు పనులు ఉంటే సరిచేసి నీళ్లు అందించేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందన్నారు. ఈ ఏడాది ముందే రిజర్వాయర్లలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయని ఎక్కడ సాగునీటికి, తాగునీటికి నీళ్ల సమస్య లేదన్నారు. భూగర్భజలాలు కూడా పెరిగాయన్నారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో డీఈ హేమలత, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పర్యాటక దినోత్సవం

పర్యాటక రంగం గురించి వివరిస్తున్న ప్రిన్సిపాల్

కొల్లాపూర్, సెప్టెంబర్ 27 : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో పర్యాటక రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. విద్యార్థులకు పర్యాటక రంగం యొక్క ప్రభావం గురించి వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు స్వర్ణలత, వెంకటయ్య, రమేశ్ కుమార్, కురుమయ్య, శివుడు, విష్ణు, సోఫిపాషా, మౌనిక, కేశవులు, బాలు, మహాదేవుడు, అనిత, నర్సింహ ఉన్నారు.

కొండా లక్ష్మణ్‌కు నివాళి

- ఘనంగా జయంతి వేడుకలు
- నివాళులర్పించిన కలెక్టర్, ఎస్పీలు

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 27: స్వాతంత్ర్య పోరాటంలో నిజాం వ్యతిరేక ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ సాధనకు పోరాడిన తొలితరం నాయకుల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరని, ప్రత్యేక తెలంగాణకోసం మంత్రి పదవిని త్యాగం చేసిన మహనీయుడని కలెక్టర్ సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో లక్ష్మణ్ బాపూజీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తని, ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలన్నారు. బాపూజీ సేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం అతని పేరుపై కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీ పేరును పెట్టుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పన, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి ఖాజానా జీమ్ అలీ అప్సర్, డీఆర్డీఏ పీడీ ఓబులేసు, పద్మశాలి సంఘం నాయకులు వెంకటస్వామి, నిరంజన్, కుమారస్వామి, రామకృష్ణ, శేఖర్, గంగాధర్, మహేశ్, శ్రీనివాసులు, మోహన్, చంద్రశేఖర్, యూసూఫ్‌అలీ పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ గైక్వాడ్ వైభర్ రఘునాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనప ఎస్పీ రామేశ్వర్, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటటౌన్, సెప్టెంబర్ 27 : పట్టణంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కిశోర్ నాయకులు పర్వతాలు, గీత, హైమావతి, కళ్యాణి, నిర్మల, ప్రశాంతి, రాజేశ్వరి, మల్లికార్జున్, రమేశ్, శ్రీనివాసులు, వెంకటేశ్, శేఖర్ పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, సెప్టెంబర్ 27: పట్టణంలోని గాయత్రి కళాశాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసు, బీసీ విద్యార్థి సంఘం నాయకుడు భరత్ యాదవ్ పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, సెప్టెంబర్ 27 : మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణయ్య లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఈవో సత్యనారాయణ శెట్టి పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, సెప్టెంబర్ 27: పెద్దకొత్తపల్లి రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉద్యోగులు వెంకటేశ్ పాల్గొన్నారు.

ఊర్కొండ మండలంలో..

ఊర్కొండ, సెప్టెంబర్ 27 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కొండా బాపూజీ జయంతి వేడుకలను ఘనం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, ఎంపీవో లక్ష్మణ్ నాయక్, ఏపీవో నర్సింహులు పాల్గొన్నారు.

చారకొండలో..

చారకొండ, సెప్టెంబర్ 27 : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో పద్మశాలీ అభివృద్ధి సేవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గురువయ్యగౌడ్, ఆయా సంఘాల నాయకులు శ్రీనివాసులు, సత్యం, శిరందాసు శ్రీనివాస్, అశోక్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, ఏలే శ్రీనివాసులు, అశోక్, ఆంజనేయులు, బాలస్వామి, కాశీం, ఖలీల్, ముత్యాలు, సత్యంగౌడ్ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తిరూరల్, సెప్టెంబర్ 27 : నిజాం రజాకార్లను ఎదురించిన ధీరుడు, తెలంగాణ రాష్ట్రం కోసం తన పదవులను, జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కల్వకుర్తి పద్మశాలీ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలో భక్త మార్కండేయ సేవా సమితి ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ జయంతిని పుస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. అదేవిధంగా కల్వకుర్తి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీసీ సబ్‌ప్లాన్ ఆధ్వర్యంలో కొండాలక్ష్మణ్ బాపూజీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతోపాటు బీసీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పాండు, శ్రీను, భూషన్, ఆంజనేయులు, కేవీ, లక్ష్మణ్, వెంకటేశ్, శ్రీనివాసులు, రమేశ్, నర్సింహా, నారాయణ, భూషన్, శ్రీకాంత్, మహేశ్, హుసేన్, చంద్రమౌళి, మాజీ సర్పంచులు ఆనంద్, సుదర్శన్‌రెడ్డి, విజయ్‌గౌడ్ ఉన్నారు.

నాగర్‌కర్నూల్ : కలెక్టరేట్‌లో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్

నాగర్‌కర్నూల్ : ఎస్పీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



పెద్దకొత్తపల్లి : బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తాసీల్దార్ మోహన్

కల్వకుర్తి రూరల్ : కల్వకుర్తి మార్కండేయ భవన్‌లో నివాళులర్పిస్తున్న పద్మశాలీలు

అచ్చంపేట పట్టణంలో పద్మశాలీ సంఘం సభ్యులు..

కొల్లాపూర్ : బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థి సంఘం నేతలు

తిమ్మాజిపేట రెవెన్యూ కార్యాలయంలో కొండా జయంతిని నిర్వహిస్తున్న అధికారులు

రైతులు జాగ్రత్తలు వహించాలి

- జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ జడ్జి సబిత

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 27: రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు సమయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ జడ్జి సబిత అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో శుక్రవారం తెలకపల్లి మండలంలోని తాళ్లపల్లిలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా ఆమె పాల్గొని మాట్లాడారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు సమయంలో వ్యాపారుల నుంచి రసీదు తీసుకోవాలని, ఐఎస్ఐ మార్క్ ఉన్న విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. భూములు, ప్లాట్లుకొనేముందు వాటిని ముందుగా పరిశీలించదగిన విషయాలు ఆ భూములు వారసతగా వచ్చినవా, స్వార్జితంగా వచ్చినవా గుర్తించాలన్నారు. పేదవారికి అసైన్డ్ భూములు, గైరాన్ భూములు ఉంటాయని, అసైన్డ్, గైరాన్ భూములు అమ్మకానికి కూదరదని పేర్కొన్నారు. తెల్లకాగితాలపై, కాలీ ప్రామిసరీ నోట్‌పై సంతకాలు పెట్టరాదని సూచించారు. జూనియర్ జడ్జి మౌనిక మాట్లాడుతూ సమాజంలో అక్కాచెల్లెళ్లు, అన్నా దమ్ముల మధ్య మనస్పర్థలు ఏర్పడి చాలా క్రిమిన్ కేసులు, భూతగాదాల వల్ల వస్తున్నాయని, ఆ సమస్యలను కుటుంబ సభ్యులు, గ్రామ పెద్ద సమక్షంలో ఇరుపక్షాలు సమస్యను పరిష్కరించుకుంటే మంచిదని పేర్కొన్నారు. కుటుంబంలో ఆడపిల్లలకు కూడా మగ పిల్లలతో సమానంగా ఆస్తిలో హక్కు ఉంటుందన్నారు. ఈనెల 28వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా భూతగాదల కేసులు, రాజీ అవ్వదగు క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలకపల్లి ఎస్సై నరేశ్, న్యాయవాదులు అలవెందన్‌గౌడ్, మధుసూదర్‌రావు, శ్యాంప్రసాద్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, రాంచందర్, శంకర్, దయానంద్, రమేశ్, జగదశ్, కేశవరెడ్డి, రాజు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా సీనియర్ జడ్జి సబిత

గర్భిణులకు సీమంతాలు

బల్మూరు, సెప్టెంబర్ 27 : ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ పరిధిలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఆయన సతీమణి అనురాధ సమక్షంలో గర్భిణులకు సీమంతాలు చేశామని పీవో దమయంతి శుక్రవారం తెలిపారు. ప్రాజెక్ట్ పరిధిలో పోషణమాసంలో భాగంగా క్యాంప్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశామని, తల్లిబిడ్డల ఆరోగ్యం, పోషకాహారం అంశాలపై ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఉద్యోగవిరమణ చేసిన వారికి ఎమ్మెల్యే శాలువ, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో విజ్ఞాన్, శంకర్, శ్రీశైలం, సూపర్ వైజర్‌లు విజయలక్ష్మి, నిర్మల, బాషాబీ, సిబ్బంది పార్వతి, మౌనిక, సునీత ఉన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

కల్వకుర్తిరూరల్, సెప్టెంబర్ 27 : కల్వకుర్తి మండలం మార్చాల జెడ్పీహెచ్ఎస్‌లో కల్వకుర్తి వీరభద్ర కంటి దవాఖాన ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు నిర్వహించిన కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా పాఠశాలలోని 250 మంది విద్యార్థులకు కంటి వైద్యుడు వీరభద్రం వైద్య పరీక్షలు నిర్వహించి వారికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సీవీరమణ, పీడీ యాదయ్యగౌడ్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఘనంగా భగత్ సింగ్ జయంతి

కొల్లాపూర్, సెప్టెంబర్ 27 : భారత స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ జయంతి వేడుకలను శుక్రవారం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. భగత్ సింగ్ జయంతి సందర్భంగా కొల్లాపూర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు శేఖర్, సాయి, యశ్వంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

సరకులు పంపిణీ

వెల్దండ, సెప్టెంబర్ 27 : మండలంలోని కొట్ర గ్రామానికి చెందిన లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న కొట్ర గ్రామసేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రవీందర్‌రావు, సభ్యులు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం 25 కేజీల బియ్యం, 9 రకాల నిత్యావసర సరకులను అందజేశారు. వారి వెంట నాయకులు మల్లేశ్, రవి, హరిప్రసాద్, శివ, బాలస్వామి, నందు, శ్రీకాంత్, భానుప్రసాద్ ఉన్నారు.

దసరా బోనస్ ఇవ్వాలి

బిజినేపల్లి, సెప్టెంబర్ 27: గ్రామ పంచాయతీ కార్మికులందరికీ ప్రభుత్వం వెంటనే దసరా బోనస్‌ను ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండలంలోని కారుకొండలో గ్రామ పంచాయతీ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. చాలీచాలని జీతాలను పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం పట్టించుకొని హెల్త్‌కార్డులను, ఆరోగ్యబీమా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మల్లేశ్, చిన్నయ్య, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

నల్లమలలో గుప్తనిధుల తవ్వకాలు

- కారు వదిలేసి దుండగులు పరారీ

అమ్రాబాద్, సెప్టెంబర్ 27 : అమ్రాబాద్ మండలంలోని బీకే లక్ష్మాపూర్‌తండా సమీపంలో పురాతన ఆలయంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపి న వారిని చట్టపరంగా శిక్షించాలని శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గ్రామస్తులు ఎస్సై రమేశ్‌కు ఫిర్యాదును అందజేశారు. ఈ విషయంలో గ్రామస్తులు వివరాల ప్రకారం గురువారం అర్ధరాత్రి ఇద్దరు వ్యక్తులు ఓ కారులో నుంచి దిగడం గమనించిన కొంత మంది గ్రా మస్తు లు ఈ సమయంలో ఇక్కడికి ఎందుకు వచ్చారని వారిని ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు తెలిపారని, తండావాసులు అక్కడికి వచ్చి వారిని గుర్తించగా అందులో దేశావత్ రవీందర్ ప్రభుత్వ టీచర్ సీపీఎస్ కొత్తపల్లిలో పనిచేస్తున్నాడని అతనితో పాటు మరోవ్యక్తి ఉన్నట్లు వారు తెలిపారు. వీరు కొంతమంది సహకారంతో తండా సమీపంలోని పురాతన లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో గుప్తనిధుల తవ్వకానికి వచ్చినట్లు అనుమానం కలిగి వారిని పట్టుకొని పోలీసులకు అప్పజెప్పాలని ప్రయత్నించగా సమాచారం అం దించకుండానే పోలీసులు ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారని వారిని, వారి కారు, ద్విచక్ర వాహనం, తవ్వకాలకు సంబంధించిన మిషన్లను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆలయం లో పలికి వెళ్లి చూడగా గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు ఆనవాళ్లు ఉన్నాయని తెలిపారు. మిగతా వ్యక్తులు పరారీలో ఉన్నారని తవ్వకాలు జరిపిన వారికి చట్టపరమైన శిక్ష విధించాలని ఈ సందర్భంగా గ్రామస్తులు కోరారు. అదేవిధంగా పోలీసులు స్వాధీనం చేసుకున్న కారు, ద్విచక్ర వాహనం తవ్వకాల సామగ్రిలను తెల్లవారేసరికి పట్టుబడ్డ వ్యక్తులను పోలీసులు వదిలేశారని గ్రామస్తులు ఆరోపించారు. కార్యక్రమంలో తండావాసులు పాండు, జయరాం, బాలు, హన్మంతు, వెంకటనారయ్య, సామ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



అమ్రాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు అందజేస్తున్న గ్రామస్తులు

పారిశుధ్య కార్మికులకు అవగాహన

కోడేరు, సెప్టెంబర్ 27 : కోడేరులోని మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంపై మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పారిశుధ్య కార్మికులకు శుక్రవారం ఎంపీడీవో శ్రావణ్‌కుమార్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛత హీ, పరిశుభ్రత గురించి వారికి వివరించారు. అనంతరం ఆర్థిక అక్షరాస్యత కేంద్ర సభ్యులు చిన్నికృష్ణ, శివకృష్ణలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యూనియన్, ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

నిందితులను రిమాండ్‌కు తరలింపు

అచ్చంపేటటౌన్, సెప్టెంబర్ 27 : ఈ నెల 16వ తేదీన నగల దుకాణంలో చోరీ చేసిన నిందితులను అదుపులోకి తీసుకొని శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. అచ్చంపేట ఎస్సై రాములు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల16వ తేదీన అచ్చంపేటలోని వెంకటేశ్వర జ్యువలరీ దుకాణంలో నలుగురు మహిళలు లోపలికి ప్రవేశించి ఇద్దరు మహిళలు షాపు యజమాని వెంకటరమణతో మాట్లాడుతూ వారి దృష్టి మరల్చి అందులో ఓ మహిళ షాపులోని 10జతల వెండి కాళ్ల పట్టీలు దాదాపు వాటి విలువ రూ.1.80లక్షల విలువ చేసే నగలను దొంగిలించారు. ఈ విషయమై దుకాణాదారు పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీస్ సిబ్బంది కేసునమోదు చేసి, సీసీ కెమెరాలను పరిశీలించి దర్యాప్తు చేయగా నిందితులు ముడావత్ బుజ్జి భర్త వెంకటేశ్, ముడావత్ లక్ష్మి భర్త కృష్ణ, ముడావత్ అస్లీ భర్త రాములు వీరిరువురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారని ముడావత్ సువర్ణ పరారీలో ఉన్నట్టు తెలిపారు. వీరు తిమ్మాజిపేట మండలం బాజీపూర్ తండా నివాసులుగా గుర్తించారు. వీరి నుంచి వెండి పట్టీలను కేజీ 45 గ్రాములు రికవరీ చేశారని తెలిపారు.

విద్యార్థుల సీడ్‌బాల్ తయారీ

బల్మూరు, సెప్టెంబర్ 27 : బల్మూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మొక్కలను నాటేందుకు మట్టితో సీడ్‌బాల్ తయారీ శిక్షణ ఇచ్చినట్లు వా సవీ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు దాదాపు 5వేల సీడ్‌బాల్ తయారు చేశామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, క్లబ్ సభ్యులు ఉన్నారు.

యువత డ్రగ్స్ బారిన పడొద్దు

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 27: యువత డ్రగ్స్ బారిన పడొద్దని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. డ్రగ్స్ తీసుకొని యువత ఎలా మారిపోతున్నారనే దానిపై రూపొందించిన పాటల సీడీని శుక్రవారం ఎస్పీ ఆవిష్కరించారు. రాష్ట్రంలోని యువత డ్రగ్స్, మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు ఈ పాటలను రూపొందించినట్లు పేర్కొన్నారు. సింగర్ మీసాల రాము ఆధ్వర్యంలో రూపొందించిన సీడీని ఎస్పీ ఆవిష్కరించారు. త్వరలో వీడియో సాంగ్‌ను విడుదల చేస్తామన్నారు. మాదకద్రవ్యాల నుంచి దేశ భవిష్యత్తుని కాపాడే యువతను మనం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్పీ కోరారు. ఈ సందర్భంగా పాటలకు సపోర్టు చేసిన కళాకారులను అందరికీ మెమోంటోలు అందజేసి ఎస్పీ సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

సీడీని ఆవిష్కరిస్తున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

ఆలయం ఎదుట గ్రామస్తుల ధర్నా

ధర్నా చేస్తున్న గ్రామస్తులు

ఊర్కొండ, సెప్టెంబర్ 27 : మండలంలోని ఊర్కొండపేట గ్రామ సమీపంలోని పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయం ఎదుట శుక్రవారం ఉర్కొండపేట గ్రామస్తులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ఆలయ చైర్మన్ పదవిని తమ గ్రామానికి చెందిన వ్యక్తులకు కాకుండా రాచాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడి పేరును ఆలయ చైర్మన్‌గా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పరిశీలిస్తున్నట్లు తెలియడంతో ఊర్కొండపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు వ్యతిరేఖంగా నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. ఇప్పటికైన ఆలయ చైర్మన్ పదవిని తమ గ్రామానికి చెందిన వ్యక్తికే ఇవ్వలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికీ జీవితబీమా అవసరం

అమ్రాబాద్, సెప్టెంబర్ 27 : ప్రతిఒక్కరికీ జీవితబీమా తప్పనిసరిగా ఉండాలని ఎంఎస్ లైఫ్ స్టీల్‌ఐరన్ మేనేజర్ రాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంఎస్ లైఫ్ బాలాజీ కమ్యూనికేషన్స్ ఆధ్వర్యంలో పది మంది భవన కార్మికులకు కంపెనీ తరపున రూ.2లక్షల చొప్పున ఉచిత ఇన్సూరెన్స్ బాండ్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంఎస్ లైఫ్ ఏరియా మేనేజర్ మల్లేశ్, డీలర్ శ్రీనివాసులు, కార్మికులు సుల్తాన్, సాధిక్, అజీజ్, వెంకటయ్య, మాసయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE
★కల్వకుర్తిలో 150 గజాల ఇండిపెండెంట్ హౌస్ అమ్మకానికి సిద్ధంగా ఉన్నది. 40 అడుగుల రోడ్ మరియు 700 మీటర్ల నుండి MBNR X ర